వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

- అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్
- ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం పున: ప్రారంభం

సిద్దిపేట, ఆగస్టు 24 : వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ అన్నారు. శనివారం సిద్దిపేటలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో వీధి కుక్కల నియంత్రణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు కుక్కలకు చేసే ఆపరేషన్‌పై వివరించారు. ఇప్పటికే 20 కుక్కలకు ఆపరేషన్ చేసినట్లు వైద్యులు అదనపు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. కేంద్ర ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కుక్కల బెడద ఉందని సమాచారం ఇస్తే వాటిని పట్టుకొని ప్రత్యేక వాహనంలో కేంద్రానికి తీసుకొచ్చి ఎస్‌వోపీ ప్రకారం స్టెరిలైజేషన్, సర్జరీ చేసి ఇక్కడ కొన్ని రోజులు ఆశ్రమంలో విశ్రాంతి కోసం ఉంచుతారని తెలిపారు. తర్వాత వాటికి ఎక్కడి నుంచి తీసుకొచ్చారో ఆ ప్రాంతంలో విడిచి పెడుతారని తెలిపారు. దీని పలితంగా తొందరగా వాటికి గర్భం రాదని, రానున్న రోజుల్లో కుక్కల బెడద ఉండదన్నారు. వీధి కుక్కల నియంత్రణకు సిద్దిపేట మున్సిపల్ ప్రత్యేక దృష్టి సారించిదన్నారు. అనంతరం ఆమె ప్రాంతీయ పశు వైద్యశాల లోపల మెడిసిన్ విభాగం, ఇతర పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక ఆదికారి జగత్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రేరణ, వైస్ చైర్మన్ జంగింటి కనుకరాజు,స్థానిక కౌన్సిలర్ వడ్లకొండ సాయికుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పున:ప్రారంబిస్తున్న ఆదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

గజ్వేల్, ఆగస్టు 24 : మల్లన్నసాగర్ ముంపు గ్రామాల సమస్యలను కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని మాజీ సర్పంచ్‌లు ఎమ్మెల్సీ యాదవరెడ్డికి శనివారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ముంపు గ్రామాలను పంచాయతీలుగా కొనసాగించాలని, మున్సిపాలిటీలో విలీనం చేస్తే నిర్వాసితులకు పన్నుల భారం ఎక్కువ అవుతుందన్నారు. అర్హత ఉన్నా నేటికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు రాని వారిని ఆదుకోవాలన్నారు. ముంపు గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల, శ్మశాన వాటికను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు పంట రుణమాఫీ చేసేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కొలిచేలిమే స్వామి, మద్దూరి రాము, బాలకిషన్, కనకయ్య, ఘనపూరం మల్లేశం, మైసని రాజు, యాదగిరిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ యాదవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

కేసీఆర్ ట్రోఫీపై మాట్లాడే నైతిక హక్కు లేదు

సిద్దిపేట, ఆగస్టు 24 : కేసీఆర్ ట్రోఫీపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డికి లేదని సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ అన్నారు. శనివారం సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో క్రీడాకారుల తల్లిదండ్రులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ ట్రోఫీ విజేతలకు డబ్బులు, బహుమతులు ఇవ్వలేదని తెలియకుండా మాట్లాడడం సరికాదన్నారు. ఏమైనా మాట్లాడే ముందు వివరాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. క్రీడా అధికారులకు ఫోన్ చేసి భయాభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. సమావేశంలో నాయకులు మహేశ్, శ్రీనివాస్, బాబు, రమేశ్, రఘు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున్

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత

మిరుదొడ్డి ఆగస్టు 24 : మండల కేంద్రంలో ఇటీవల గుండె పోటుతో బోయిని నాగరాజు మృతి చెందారు. శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయంతో పాటు, బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దారమల్లయ్య, భూమ రాజయ్య, పెద్ద మాతరి మల్లయ్య, బాబు, కనుకయ్య, రంగమైన మల్లయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యాన్ని అందజేస్తున్న తోట అంజిరెడ్డి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

చేర్యాల, ఆగస్టు 24 : పరిసరాలను శుభ్రంగా ఉండడమే ముఖ్యమని చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి బట్టలు, సబ్బులు, నూనె, మాస్కులు ఇవ్వాలని తీర్మానం చేశారు. బతుకమ్మ చెరువు దగ్గర విజయదశమి, బతుకమ్మ ఏర్పాట్లలో భాగంగా జేసీబీతో మొరం పోసేందుకు సభ్యులందరూ ఆమోదం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వీధులు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి

ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 24 : మండలంలోని వల్లంపట్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు నవత మధు తండ్రి ఎర్రం వెంకన్న జ్ఞాపకార్థం 7వ తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన చెట్కూరి ఉషశ్రీకి రూ.3 వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన మాచర్ల కావ్యకు రూ.2వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బోకూరి బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగదు బహుమతి అందజేస్తున్న ఎన్ఆర్ఐ దంపతులు నవత మధు

డెంగీతో బాలుడి మృతి

సిద్దిపేట, ఆగస్టు 24 : పట్టణంలో డెంగీతో ఐదేండ్ల బాలుడు మృతి చెందాడు. బాలుడి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తూ దవాఖాన ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. స్థానికులు తెలిపిన వివరాలు.. చిన్నకోడూరు మండలం అల్లీపూర్‌కు చెందిన రాజు రజిత దంపతులు సిద్దిపేట పట్టణంలోని మైత్రివనంలో నివాసముంటున్నారు. వారి పెద్ద కుమారుడు ఆయాన్ష్ (5)కు ఈ నెల 19న జ్వరం వచ్చిందని దవాఖానకు తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు నార్మల్ జ్వరం ఉందని ట్రీట్‌మెంట్ చేసి మాత్రలు ఇచ్చి పంపారు. ఆ తర్వాత 22న మళ్లీ జ్వరం రావడంతో దవాఖానకు తీసుకొచ్చారు. పరీక్షలు చేయగా డెంగీ నిర్ధారణ కావడంతో అడ్మిట్ చేయాలని చెప్పారు. 23న రాత్రి బాలుడికి ఇంజక్షన్ వేశారు. దీంతో జ్వరం బాగా పెరిగింది. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం శనివారం ఉదయం పట్టణంలోని మరో దవాఖానకు డాక్టర్‌తో సహా తీసుకెళ్లారు. అక్కడ వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తుండగానే పరిస్థితి విషమించి బాలుడు మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు డాక్టర్లు వైద్యం చేయడంలో నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ చనిపోయాడని ఆరోపిస్తూ దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని బాలుని కుటుంబ సభ్యులకు సముదాయించారు.

పిల్లల దవాఖానలో ఆందోళన చేస్తున్న బంధువులు

ఎక్కడా నిర్లక్ష్యం లేదు

బాలుడు దవాఖానలో చేరినప్పటి నుంచి మెరుగైన వైద్యం అందించామని వైద్యులు మనోహర్ తెలిపారు. డెంగీలో ఎంసె పాలిటీస్, ఎన్నీ పలోపతి అనే రెండు వైరస్‌లు అటాక్ కావడంతో బ్రెయిన్‌పై ఎఫెక్ట్ పడి బాలుడు మృతి చెందాడన్నారు. బాలుడిని కాపాడేందుకు తాము అత్యున్నతమైన వైద్యం అందించామని, వెంటిలేటర్ చికిత్స కోసం తానే స్వయంగా మరో దవాఖానకు తీసుకెళ్లానని తెలిపారు. వైద్యం విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించలేదన్నారు.

టాయిలెట్స్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 24 : మనం నిత్యం ఉపయోగించే టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ సూచించారు. హుస్నాబాద్‌లోని మాడల్ స్కూల్‌ను శనివారం ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా టాయిలెట్స్‌ను పరిశీలించి, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవం సూపర్‌వైజర్ జాలిగాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ తదితరులు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మిరుదొడ్డి, ఆగస్టు 24 : విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలని ఎంఈవో జోగు ప్రభుదాస్ అన్నారు. శనివారం లింగుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఎం బాలకిషన్, కిచ్చని నీలం కలిసి సొంత ఖర్చులతో విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న ఎంఈవో ప్రభుదాస్

అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య

దుబ్బాక, ఆగస్టు 24 : అప్పుల బాధ భరించలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు... మండల పరిధిలోని పద్మనాభునిపల్లికి చెందిన ముక్కపల్లి కనకయ్య(38)కు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో రెండు బోరు బావులు తవ్వించాడు. నీరు లేకపోవడంతో పంట సాగు చేయలేకపోయాడు. తనకు డ్రైవింగ్ రావడంతో, ఉపాధి కోసం తెలిసిన వారి వద్ద అప్పులు చేసి ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. వ్యవసాయ పనులు (దుక్కులు దున్నకాలు) తదితర వాటికోసం కనకయ్య ట్రాక్టర్ అద్దెకు పెట్టేవాడు. ఈసారి పంట సాగు తగ్గడంతో కనకయ్య ట్రాక్టర్ పనులకు వెళ్లలేకపోయాడు. ట్రాక్టర్ కోసం తెచ్చిన అప్పులు వడ్డీలతో అధికమయ్యాయి. వాటిని తీర్చేందుకు ట్రాక్టర్‌తో పాటు క్వాలీస్ వాహనాన్ని అమ్మేశాడు. అప్పులు తీరకపోవడంతో కనకయ్య మానసికంగా కలత చెందాడు. శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన కనకయ్య రాత్రి తిరిగి వచ్చాడు. ఇంటి ఆవరణలో పడిపోయి, వాంతులు చేసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే చికిత్స కోసం కుటుంబీకులు సిద్దిపేట జిల్లా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మెరుగైన వైద్యం కోసం మరో ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. మృతుడి భార్య బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

కనకయ్య (ఫైల్)

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కొమురవెల్లి, ఆగస్టు 24 : మండలంలోని గురువన్నపేటకు చెందిన అందె వీరేశం అనారోగ్యంతో గతేడాది దవాఖానలో చికిత్స పొందారు. ఈ విషయం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండీ అర్షద్‌అలీ అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బాధితుడికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం అర్షద్‌అలీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా వెంకట్ గౌడ్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 24 : అక్బర్‌పేట-భూంపల్లి మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ శాఖ మండల అధ్యక్షుడిగా సిద్ధి వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బెంద్రం చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చి వేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీరన్న

చేర్యాల, ఆగస్టు 24 : చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్‌లో అక్రమ కట్టడాలు కూల్చివేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కార్యదర్శి అందె బీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. చేర్యాల కుడి చెరువు సమీపంలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని ఆరోపించారు. హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను కూల్చివేతను స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా అక్రమ కట్టడాలను కూల్చివేయాలన్నారు.

దుబ్బాక ఏడీఏగా మల్లయ్య

దుబ్బాక, ఆగస్టు 24 : దుబ్బాక వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకుడిగా (ఏడీఏ) కంపటి మల్లయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిజాంబాద్ జిల్లా భీంగాల్ డివిజన్ నుంచి దుబ్బాకకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు దుబ్బాక ఏడీఏగా పని చేసిన శ్యామ్‌సుందర్ మెదక్ డివిజన్‌కు బదిలీ అయ్యారు.

డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం

గజ్వేల్, ఆగస్టు 24 : డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులను కాపాడుకుందామని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ చైర్మన్ చంటి అన్నారు. శనివారం మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విశ్వతేజ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో అంబదాస్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక సర్వేకు కమిషన్ వేయాలి

గజ్వేల్, ఆగస్టు 24 : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక, ఆర్థిక సర్వేకు కమిషన్ వేసి ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను శాస్త్రీయంగా వర్గీకరించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ కోరారు. ఎస్సీ ఉపకులాలకు మొదటి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్ర కారం ఎస్సీ, ఎస్టీలపై నేటికి కొనసాగుతున్న అంటరానితనం, కుల వివక్ష అణచివేత సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధిపై అధ్యయనానికి ప్రత్యేక జాతీయ స్థాయి కమిషన్ వేసి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలను జనాభా ధామాషా ప్రకారం వర్గీకరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడకుండా ఎస్సీలలో ఉండే సమస్యలపై ఉమ్మడి పోరాటానికి కలిసి రావాలని కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతమడక యాదగిరి, కనకయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 24 : ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేలా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆర్డినెన్స్ తేవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతమడక యాదగిరి, కనుకయ్య, రమేశ్ పాల్గొన్నారు.

కోడి పిల్లల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అక్కన్నపేట, ఆగస్టు 24 : లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సబ్సిడీపై రైతులకు అందించే కోడి పిల్లల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. లోడీ డైరెక్టర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కేశనాయక్‌తండాలో గిరిజన రైతులకు సోనాలి గ్రామ ప్రియ కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు వ్యవసాయంతో పాటు కోడిపిల్లల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ సిబ్బంది కనకం రవీందర్, భూక్య బిచ్చ, మూడావత్ తిరుమల, పిల్లి రమేశ్ రైతులు పాల్గొన్నారు.

కొండపాక పాఠశాలకు బీరువా బహూకరణ

బీరువాను బహూకరిస్తున్న వీఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

కొండపాక (కుకునూరుపల్లి), ఆగస్టు 24 : కొండపాక మండల కేంద్రంలోని బాలికల పాఠశాల విద్యార్థులకు శనివారం వీఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి గుర్తింపు కార్డులు, బెల్ట్‌లతో పాటు పాఠశాలకు బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం విఠల్, అమ్మ కమిటీ చైర్‌పర్సన్ యాదలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రసమయి బాలకిషన్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు

బెజ్జంకి, ఆగస్టు 24 : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తే సహించబోమని, కాంగ్రెస్ నాయకుల వాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణంగా రైతులకు రుణమాఫీ జరిగే వరకు పోరాడుతామని, వ్యక్తిగత దూషణలకు దిగితే ఊరుకోమన్నారు.

లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకుడు

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

దుబ్బాక, ఆగస్టు 24 : ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న బంగారం, నగదు ఉన్న పర్సును అందజేసి కండక్టర్ నిజాయితీ చాటుకున్నది. వివరాలు.. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటకు చెందిన సంగం రాజమణి శుక్రవారం దుబ్బాక డిపోకు చెందిన బస్సులో దుబ్బాక నుంచి బీబీ పేటకు ప్రయాణించింది. ఆ బస్సులో ప్రయాణికురాలు తన పర్సును మరిచిపోయింది. కండక్టర్ దేవమ్మ పర్సును గమనించగా అందులో మూడున్నర తులాల బంగారు గొలుసు, రూ.3వేల నగదు ఉంది. ఆ పర్సును కండక్టర్ డిపో అధికారులకు అందజేసింది. శనివారం డిపో అధికారుల సమక్షంలో బాధితురాలికి ఆ పర్సును కండక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కండక్టర్‌ను అభినందించి సన్మానించారు.

బాధితురాలికి బంగారు గొలుసు, నగదు అందజేస్తున్న డిపో అధికారులు, కండక్టర్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత

దుబ్బాక, ఆగస్టు 24 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శనివారం దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు బాధితులకు అందజేశారు. మండల పరిధిలోని రామక్కపేటకు చెందిన స్వామి, లచ్చపేటకు చెందిన మాదవ్‌రెడ్డి, దుబ్బాక డబుల్ బెడ్‌రూం కాలనీకి చెందిన శంకర్, మల్లాయిపల్లికి చెందిన కనకరాజు ఇటీవల తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని దుబ్బాక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై దుబ్బాక ఎస్సై గంగరాజు సీఈఐఆర్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసి పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి, వాటిని రికవరీ చేశారు. బాధితులకు ఫోన్లను ఎస్సై గంగరాజు అందజేశారు. ఒకే సారి నాలుగు మొబైల్ ఫోన్లు అందజేయడం విశేషం.

బాధితులకు మొబైల్ ఫోన్లను అప్పగిస్తున్న ఎస్సై గంగరాజు

మిరుదొడ్డి : భూంపల్లి పీఎస్‌లో కృష్ణాష్టమి వేడుకలు

సింగాటం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

వైభవంగా ప్రథమ వార్షికోత్సవాలు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 23 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో బొడ్రాయి, పోచమ్మ ఆలయ, విగ్రహాల పునః ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం బొడ్రాయి వద్ద అభిషేకాలు, రుద్రహోమం, పోచమ్మ ఆలయం వద్ద అభిషేకాలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుల బహిష్కరణలో ఆరు గురిపై కేసు

దుబ్బాక, ఆగస్టు 23 : దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండలం బొప్పాపూర్‌లో నాలుగు రోజుల క్రితం కులం కట్టుబాటుతో మృతుడి ఇంటికి కుల స్తులు దూరంగా ఉన్న ఘటనపై ఆరు గురిపై కేసు నమోదు చేశారు. వివరాలు.. గ్రామానికి చెందిన బండమీది సాయిలు (71) మృతి చెందారు. మృతుడి కుటుంబానికి కుల పెద్దలు కుల బహిష్కరణ చేయడంతో కులస్తులు తమ ఇంటికి రావడం లేదని మృతుడి భార్య పోచవ్వ భూంపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు గవ్వల చంద్రయ్య, కోనాపురం శ్రీనివాస్, మారి చంద్రయ్య, గవ్వల పెంటయ్య, ఎనగుర్తి పద్మయ్య , దుంపలపల్లి స్వామిపై కేసు నమోదు చేసినట్లు భూంపల్లి ఎస్సై హరీశ్ తెలిపారు. ఈ ఘటనపై మృతుడు బండమీది సాయిలు సోదరుడు మల్లయ్య శనివారం హైదరాబాద్‌లో మానవ హక్కుల కమిషన్‌కు, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

మహిళా చట్టాలపై అవగాహన

హుస్నాబాద్, ఆగస్టు 24 : హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం సీఐ శ్రీనివాస్ నూతన చట్టాలు, మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు, షీ టీమ్ ప్రతినిధులు సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన కోహెడ ఎస్సై

కోహెడ, ఆగస్టు 24 : కోహెడ ఎస్సైగా అభిలాష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిద్దిపేట సీపీ అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 24 : ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలతో విద్యార్థులకు అన్ని అంశాలలో కనీస సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని కుకునూరుపల్లి మండల నోడల్ ఆఫీసర్(ఎంఎన్‌వో) బి.సత్తయ్య అన్నారు. శనివారం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. బాషాభివృద్ధి, చతుర్విధ పక్రియలు వచ్చేలా బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ సంతోశ్, ఆయా పాఠశాలల ఉపా